క్లుప్తంగా

ఆదర్శనగర్ మసీదులో ఎంవీవీ ప్రార్థనలు



ముస్లిం పెద్దలతో కలిసి ప్రార్థనలు చేస్తున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

ఆరిలోవ: జీవీఎంసీ 10వ వార్డు ఆదర్శనగర్‌లో మసీదును వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ శుక్రవారం సందర్శించారు. అనంతరం మత పెద్దలతో కలిసి ఆయన ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ మసీదులో ముస్లిం మత పెద్దలు ఆయనను ఆశీర్వదించారు.

నేడు పోలమాంబ ఆలయంలో అన్నదానం

ఏయూ క్యాంపస్: స్థానిక కరకచెట్టు పోలమాంబ అమ్మవారి వార్షిక జాతరలో భాగంగా శనివారం ఆలయ ఆవరణలో అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో కె.గాయత్రి ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులంతా విచ్చేసి అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

ఆరిలోవ: విద్యుత్ విభాగం అధికారులు పైనాపిల్ కాలనీ 11 కేవీ ఫీడర్ పరిధిలో శనివారం విద్యుత్ మరమ్మతులు చేపట్టనున్నారు. దీంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఏపీ ఈపీడీసీఎల్ జోన్-3 ఈఈ పి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫీడర్ పరిధిలో పైనాపిల్ కాలనీ, కామాక్షినగర్, సీబీడీ కార్యాలయం, జేఎస్ఎన్‌యూఆర్ఎం కాలనీ, శ్రీకృష్ణాపురం, రామకృష్ణాపురం, ముడసర్లోవ, గోల్ఫ్ క్లబ్ ప్రాంతాలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఐఐఎంలో ముగిసిన శిక్షణ తరగతులు



శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులతో ఐఐఎం విశాఖ అధికారులు

ఏయూ క్యాంపస్: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం)లో ఐదు రోజుల లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రొగ్రాం శిక్షణ తరగతులు ముగిశాయి. 28 మంది మహానంది కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ అధికారులు విజయవంతంగా తమ శిక్షణను శుక్రవారం పూర్తిచేశారు. ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్(పర్సనల్) ఎస్.సి.పాండే మాట్లాడుతూ అన్ని దశల్లో నాయకత్వాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. తమ కింద పనిచేసే సిబ్బంది పట్ల ప్రేమను చూపడం, వారి సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అవసరమన్నారు. ఇవి సంస్థలో సానుకూల మార్పులకు నాందిగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగాం డైరెక్టర్ ఆచార్య బిషఖ ముజుందార్, ఆచార్య ఎం.వి.అనూరాధ, పాల్గొన్నారు.

అంతా అభివాదంతో సరి



రోడ్డు షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న బాలకృష్ణ

ఆరిలోవ: తూర్పు నియోజకవర్గంలో సినీనటుడు బాలకృష్ణ శుక్రవారం రోడ్డు షో నిర్వహించారు. ఇందు కోసం టీడీపీ నాయకులు ముందుగానే విస్తృత ప్రచారం చేశారు. ఈ రోడ్డు షో పార్కు హోటల్ నుంచి పెదజాలరిపేట, జోడుగుళ్లపాలెం, విశాలాక్షినగర్, హనుమంతవాక, వెంకోజీపాలెం, డెయిరీఫారం, రవీంద్రనగర్, బాలాజీనగర్, ఆరిలోవ కాలనీ మీదుగా చినగదిలి సాయిబాబా గుడి వరకు సాగింది. ఎక్కడా బాలకృష్ణ మాట్లాడకుండా చేతులు ఊపుతూ అభివాదం చేసుకుంటూపోయారు. ఎక్కడా మాట్లాడకపోవడంతో ఎందుకు వచ్చి వెళ్లాడో తెలియలేదంటూ అభిమానులు తెల్లముఖం వేశారు.

'తూర్పు' అభివృద్ధికి ఎంవీవీని గెలిపించండి



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, చిత్రంలో ఎంవీవీ



సిద్ధం సభకు పెద్ద ఎత్తున హాజరైన 18వ వార్డు ప్రజలు

- రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి పిలుపు
- 18వ వార్డులో సిద్ధం సభకు జననీరాజనం

ఎంవీపీ కాలనీ: తూర్పు నియోజకవర్గం అభివృద్ధిని కాంక్షించే వారంతా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణను గెలిపించాలని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ ఎంవీవీ ఆధ్వర్యంలో 18వ వార్డులో శుక్రవారం నిర్వహించిన మేము సిద్ధం-మా బూత్ సిద్ధం సభకు జనం పోటెత్తారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని ఆకాంక్షతో ఎంవీవీ రాజకీయాల్లోకి వచ్చారన్నారు. రానున్న ఎన్నికల్లో తూర్పు ఎమ్మెల్యేగా ఎంవీవీ సత్యనారాయణకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని సీఎం జగన్ చేరువ చేశారని గుర్తు చేశారు. విద్య, వైద్య రంగాల్లో కూడా విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో రోజురోజుకు వైఎస్సార్‌సీపీకి విశేష ప్రజాదరణ పెరుగుతోందన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి సీఎం జగన్ ప్రభుత్వం చేసిన కృషిని వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. గత మూడు పర్యాయాలు గెలిచినా టీడీపీ అభ్యర్థి నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. గత ఆరు నెలలుగా తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి తాను చేసిన కృషిని వివరించారు. ప్రతి వార్డులోను దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎన్నో పనులు రూ.కోట్లు వెచ్చించి పూర్తి చేశామన్నారు. ఎమ్మెల్యేగా గెలిపించి ప్రోత్సహిస్తే ఇంతకు మించి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థ సేవలు అందిస్తానని ఎంవీవీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పేర్ల విజయచందర్, పార్టీ నాయకులు అల్లంపల్లి రాజుబాబు, పుక్కళ్ల ధనలక్ష్మి, పుక్కళ్ల శంకర్, వాసుపల్లి జానికీరామ్, వాసుపల్లి ఎల్లాజీ, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో కళింగ వైశ్యులకు సముచిత స్థానం



ఎంపీ ఎంవీవీ సత్యనారాయణను సత్కరిస్తున్న కళింగ వైశ్యులు

ఎంవీపీ కాలనీ: శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి కళింగ వైశ్యుల సంఘం ఆత్మీయ సమావేశం శుక్రవారం ఉదయం వెంకోజీపాలెం సమీప సీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వైఎస్సార్‌సీపీ విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే కళింగ వైశ్యులకు సముచిత స్థానం లభించిందన్నారు. కులమత తారతమ్యాలు లేకుండా సీఎం జగన్ రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు మేలు చేశారన్నారు. ఇదే తరహాలో కళింగ వైశ్యుల అభివృద్ధి, సామాజిక ప్రగతికి కృషి చేశారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని కళింగ వైశ్యులను ఎంవీవీ కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పేర్ల విజయచందర్, శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి కళింగ వైశ్యుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎంవీవీ గెలుపు కోసం చర్చిల్లో ప్రార్థనలు



చర్చి ఫాదర్ ఆశీర్వాదం తీసుకుంటున్న ఎంవీవీ సత్యనారాయణ

ఎంవీపీ కాలనీ: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిగా తన విజయం సాధించే దిశగా ఆశీర్వదించాలని కోరుతూ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ శుక్రవారం తూర్పు నియోజకవర్గంలోని పలు చర్చిల్లో ప్రార్థనలు చేశారు. ఈ మేరు ఆయన ఎంవీపీ కాలనీ, లాసన్స్ బే కాలనీ, చినవాల్తేర్‌లోని పలు చర్చిలను సందర్శించారు. ఆయా చర్చిల పాస్టర్ల నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



టీడీపీ, జనసేన నుంచి పార్టీలో చేరిన యువతతో ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

ఎంవీపీ కాలనీ: ఈస్ట్ పాయింట్ కాలనీ, ఎంవీపీ కాలనీ, విశాలాక్షినగర్, ఆరిలోవ ప్రాంతాలకు చెందిన 100 మందికి పైగా యువకులు జనసేన, టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం లాసన్స్‌బే కాలనీలోని పార్టీ కార్యాలయంలో వారికి విశాఖ ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా రంజక పాలనకు ఆకర్షితులమై వైఎస్సార్‌సీపీలో చేరినట్లు వారు వెల్లడించారు.

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అఖండ విజయానికి పెద్ద ఎత్తున కృషి చేయాలని ఈ సందర్భంగా వారికి ఎంవీవీ సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్-బ్రహ్మపూర్ మధ్య సమ్మర్ స్పెషల్స్



తాటిచెట్లపాలెం: వేసవి రద్దీ దృష్ట్యా సికింద్రాబాద్-బ్రహ్మపూర్-సికింద్రాబాద్ మధ్య పలు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం కె.సందీప్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సమ్మర్ స్పెషల్ రైళ్ల వివరాలిలా..

- సికింద్రాబాద్-బ్రహ్మపూర్(07035) రైలు ఈ నెల 11, 14 తేదీల్లో రాత్రి 8.45 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.33 గంటలకు దువ్వాడ చేరుకుని, తిరిగి 9.38 గంటలకు బయలుదేరి అదేరోజు మధ్యాహ్నం 2.45 గంటలకు బ్రహ్మపూర్ చేరుకుంటుంది.
- తిరుగు ప్రయాణంలో బ్రహ్మపూర్-సికింద్రాబాద్(07036) రైలు ఈ నెల 12, 15 తేదీల్లో సాయంత్రం 4.45 గంటలకు బ్రహ్మపూర్‌లో బయలుదేరి అదేరోజు రాత్రి 9.55 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 10 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 10.05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.
- సికింద్రాబాద్-బ్రహ్మపూర్(07027) స్పెషల్ రైలు ఈ నెల 10వ తేదీ రాత్రి 8.45 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.33 గంటలకు దువ్వాడ చేరుకుని, తిరిగి 9.38 గంటలకు బయలుదేరి అదేరోజు మధ్యాహ్నం 2.45 గంటలకు బ్రహ్మపూర్ చేరుకుంటుంది.
- తిరుగు ప్రయాణంలో బ్రహ్మపూర్-సికింద్రాబాద్(07028) రైలు ఈ నెల 11న సాయంత్రం 4.45 గంటలకు బ్రహ్మపూర్‌లో బయలుదేరి అదేరోజు రాత్రి 9.55 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 10 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

ఆలోచింపజేసిన నాటికలు



నాటికలో ఓ సన్నివేశం

ఏయూ క్యాంపస్: విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి శుక్రవారం పిఠాపురం కాలనీ కళాభారతిలో నిర్వహించే నాటికల ప్రదర్శనను కళాభారతి కార్యదర్శి డాక్టర్ రాంబాబు, కోశాధికారి పైడా కృష్ణప్రసాద్, ఎం.ఎస్.శ్రీనివాస్, చలసాని కృష్ణప్రసాద్, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. చిలకలూరిపేటకు చెందిన మద్దుకూరి ఆర్ట్స్ క్రియేషన్స్ వారి ఆధ్వర్యంలో ముందుగా మంచం మీద పెళ్లి నాటికను ప్రదర్శించారు. దీనికి రచన మద్దుకూరి రవీంద్రబాబు, దర్శకత్వం నడింపల్లి వెంకటేశ్వరరావు వహించారు. నటీనటులు తమ చక్కని ప్రతిభతో అందరినీ అలరించారు. రెండో నాటికగా నీ పయనమెక్కడ ప్రదర్శన అందరినీ ఆలోచింపజేసింది. దీనికి వై.భవాని దర్శకత్వం వహించగా, రచన మద్దుకూరి రవీంద్రబాబు. ఈ కార్యక్రమంలో సి.ఎ.స్.ఎస్.రాజు, సి.వి.ఎస్.సూరి, పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు పాల్గొన్నారు.

యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



పైనాపిల్ కాలనీలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న ఏసీపీ రాంబాబు

ఆరిలోవ: రానున్న సాధారణ ఎన్నికల్లో యువత తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ద్వారాకా ఏసీపీ ఎస్.రాంబాబు సూచించారు. జీవీఎంసీ 13వ వార్డు పైనాపిల్ కాలనీ సమీప జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకుని నిజాయతీ గల పాలకులను ఎన్నుకోవాలని సూచించారు. ప్రలోభాలు, ఒత్తిడికి లొంగవద్దని కోరారు. యువత మంచి ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. దీంతో పాటు సైబర్ నేరాలు, దిశ చట్టం గురించి అవగాహన కల్పించారు. యువత సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాలకు బలికాకుండా జాగ్రతపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరిలోవ సీఐ జి.గోవిందరావు, ఎస్ఐ రామ్‌దాస్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఐటీబీఐని సందర్శించిన డీఎస్‌టీ బృందం



ఏయూలో డీఎస్‌టీ నిపుణుల బృందం సభ్యులు

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంక్లూజివ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేషన్(ఐటీబీఐ) క్రేందాన్ని డీఎస్‌టీ నిపుణుల బృందం సభ్యులు డాక్టర్ అరవింద్ కుమార్, డాక్టర్ సి.ఎస్.యాదవ్ శుక్రవారం సందర్శించారు. ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ రంగాలలో పని చేస్తున్న విధానాన్ని రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ వివరించారు. ఐటీబీఐ సీఈవో రవి ఈశ్వరపు గతేడాది కాలంలో నిర్వహించిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలియజేశారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకుని లాభదాయకంగా పయనిస్తున్న విధానాన్ని వివరించారు. స్టార్టప్ సంస్థల ఏర్పాటుకు భవనాల అవసరం ఉందని, దీనికి అవసరమైన నిధులను డీఎస్‌టీ తరపున అందించాలని కోరారు. డీఎస్‌టీ ప్రతినిధులు ఏయూ ఐటీబీఐ పనితీరును నిశితంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరింత అభివృద్ధి చేయడానికి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీబీఐ ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ ఆచార్య హెచ్.పురుషోత్తం, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణరావు, రీసెర్చ్ డెవలప్‌మెంట్ డీన్ ఆచార్య కె.బసవయ్య, ఆచార్య ఎ.కె.ఎం.పవార్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి శిష్టకరణాలు సంపూర్ణ మద్దతు



వైవీ సుబ్బారెడ్డిని సత్కరిస్తున్న శిష్టకరణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ అనూష పట్నాయక్, సంఘ నాయకులు

మధురవాడ: రానున్న ఎన్నికల్లో శిష్టకరణాలు అంతా వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు రాష్ట్ర శిష్టకరణాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ కె.అనూష పట్నాయక్, ఏపీ శిష్టకరణ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్‌కే మహంతి తెలిపారు. మధురవాడ ఐటీ సెజ్ జంక్షన్ వద్ద గల వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి నివాసంలో ఆయనను, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. భీమిలి నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అన్ని రంగాల్లో అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ఐటీ, ఇతర పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. విజన్ విశాఖ పేరుతో విశాఖపట్నం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో వైఎస్సార్‌సీపీ ముందుకు వెళ్తోందన్నారు. త్వరలోనే ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి అందరి సమక్షంలోనే వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలుపుతామన్నారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో శిష్టకరణ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు, కాపు నాయకులు తోట రాజీవ్, శిష్టకరణ అసోసియేషన్ నాయకులు గోపాలరావు, ఆదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎంవీవీ కార్యాలయంలో ఫ్లయింగ్ స్క్వాడ్స్ తనిఖీలు

ఎంవీపీ కాలనీ: స్థానిక లాసన్స్‌బే కాలనీలోని వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గం అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్స్ తనిఖీలు నిర్వహించినట్లు తెలిసింది. కార్యాలయంలో అనధికారికంగా లావాదేవీలు జరుగుతున్నాయంటూ వచ్చిన ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు జరుగుతున్నట్లు సమాచారం. మూడు బృందాలతో కూడిన ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రతినిధులు ఈ దాడుల్లో పాల్గొన్నట్లు బోగట్టా. అయితే ఈ తనిఖీలకు సంబంధించి శుక్రవారం అర్ధరాత్రి వరకు అధికారులు ఎలాంటి సమాచారం విడుదల చేయలేదు.

జోరుగా.. హుషారుగా..

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ విస్తృత ప్రచారం



9వ వార్డులో కార్యకర్తలతో కలిసి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ



9వ వార్డులో ఎంవీవీకి హారతిస్తున్న మహిళలు



17వ వార్డులో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న గేదెల నాగరాజు తదితరులు



15వ వార్డులో కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య, గిరిబాబు ప్రచారం



16వ వార్డులో ప్రచారం చేస్తున్న మొల్లి అప్పారావు



20వ వార్డులో ఇంటింటికి ప్రచారంలో వైఎస్సార్‌సీపీ మహిళా నాయకులు



22వ వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పీతల గోవింద్



28వ వార్డులో ఇస్త్రి చేస్తున్న పల్లా దుర్గారావు

ఆరిలోవ: తూర్పు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం జోరు కొనసాగుతోంది. రోజూ వార్డుల్లో కార్యకర్తలు ఇంటింటి ప్రచారాలు చేస్తున్నారు. జీవీఎంసీ 9వ వార్డులో శుక్రవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ వార్డు కార్పొరేటర్ స్వాతి, స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేశారు. పార్టీ జెండాలు, ఫ్యాన్ ఆకారంలో బెలూన్లు పట్టుకొని కార్యకర్తలు వీధుల్లో ఉత్సాహంగా ర్యాలీ చేపట్టారు. సంజయ్‌గాంధీ కాలనీ, హనుమంతవాక, సంజీవినగర్, ఎస్టీ, ఎస్సీ కాలనీ, విశాలాక్షినగర్, పోలీస్ క్వార్టర్స్, రెవెన్యూ కాలనీ, జోడుగుళ్లపాలెంలో ప్రచారం జరిపారు. ఆయా కాలనీల్లో ఎంవీవీ ఇంటింటికి వెళ్లి మహిళలు, వృద్ధులు, యువకులను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మహిళలు ఎంవీవీకి హారతిస్తూ స్వాగతం పలికారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీలక్ష్మిని ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎంవీవీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దాస్, మోహన్‌రెడ్డి, పిట్టారెడ్డి, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

17వ వార్డులో..

ఎంవీపీ కాలనీ: ప్రస్తుత ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని శుక్రవారం 17వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. 17వ వార్డు వైఎస్సానర్‌సీపీ నాయకుడు గేదెల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బీచ్ రోడ్డు: జీవీఎంసీ 15వ వార్డు పాత వెంకోజీపాలెంలోని 271, 276 బూత్‌లో కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య, వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి అప్పారి గిరిబాబు ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి మరల వైఎస్సార్‌సీపీ ఎందుకు అధికారంలోకి రావాలో ప్రజలకు వివరించారు. తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి గెలుపు కోసం ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు ప్రెసిడెంట్ పీలా వెంకట్, నరాల సత్తిబాబు, ఈశ్వరరావు, కృష్ణ, బొడ్డేటి రామకృష్ణ, వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 16వ వార్డు భాను నగర్‌లోని బూత్ నంబరు 265లో వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడు మొల్లి అప్పారావు ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని కోరారు.
- జీవీఎంసీ 28వ వార్డు రామ్‌నగర్, నెహ్రూనగర్ కాలనీలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి పల్లా దుర్గారావు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు.

ఏయూ క్యాంపస్: జీవీఎంసీ 20వ వార్డు పెదవాల్తేరులో గడప గడపకు వైఎస్సార్‌సీపీ అంటూ ఆ పార్టీ కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్ది పోలిరెడ్డి, బి.రమాదేవి, పండరీ బాయి, బుజ్జి, శేఖర్ పాల్గొన్నారు.

ఏయూ క్యాంపస్: జీవీఎంసీ 22వ వార్డులో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పీతల గోవింద్ శుక్రవారం జగన్ కోసం సిద్ధం అంటూ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు.